రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

- కనీసం 15 శాతం నిధులు ఇవ్వని ప్రభుత్వం
- విద్యార్థి సంఘాల నేతలు

రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

సీపీఐ కార్యాలయ ఆవరణలో ఫ్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

కాటారం/ కృష్ణకాలనీ, జూలై 26 : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని, కనీసం 15 శాతం నిధులు కూడా కేటాయించలేదని విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కాటారం మండలకేంద్రం, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేపట్టారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో వారు మాట్లాడారు. ప్రభుత్వం కేటాయించలేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్ అన్నారు. ఈమేరకు మండల కేంద్రంలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బడ్జెట్ గాడిని నిరసిస్తూ రాస్తారోకో చేపట్టారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు హాజరై మాట్లాడుతూ గతంలో విద్యారంగానికి రూ. 21,389 కోట్లు కేటాయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 21,292 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు, ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులం ఏర్పాటు చేస్తానని దాని ఊసే మరిచారన్నారు. యూనివర్సిటీల అభివృద్ధికి రూ.500 కోట్లు సరిపోవని కాదన్నారు. ఉస్మానియా, మహిళా యూనివర్సిటీలకు రూ.200 కోట్లు పోతే రూ.300 కోట్లతో మిగతా యూనివర్సిటీలను అభివృద్ధి చేయడం సాధ్యం కాదన్నారు. కొఠారి కమిషన్ లెక్కల ప్రకారం 30 శాతం నిధులివ్వాలని చెప్తే రాష్ట్ర ప్రభుత్వం 7 శాతం ఇవ్వడం దురదృష్టకరమన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై అసెంబ్లీలో మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు స్కాలర్‌షిప్స్ విడుదల చేస్తామని, ప్రతి విద్యార్థికి రూ.5 లక్షలు కార్డు ఇచ్చి బుక్స్ గానీ ఇతర సామగ్రి కొనుక్కోవచ్చని చెప్పారన్నారు. వెంటనే ప్రభుత్వం మరోసారి ఆలోచించి విద్యారంగంకు అధిక నిధులు కేటాయించాలన్నారు. లేకపోతే సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు నేరెళ్ల జోసెఫ్, కుమ్మరి రాజ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరేశ్, నాయకులు స్వామి, చరణ్, రఘు, చందు, ఏఐఎస్ఎఫ్ నాయకులు సాకేత్ రెడ్డి, సంపత్, రాజేశ్, దిలీప్, సాయి, లావణ్య, స్వరూప, వనిత, ఇప్ప అఖిల్, సందీప్ పాల్గొన్నారు.

గణపురం : కోతకు గురైన రహదారి

వాజేడు : ప్రగళ్లపల్లి గ్రామశివారులో భారీ గుంత

రహదారులు అస్తవ్యస్తం

- వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు
- బురదమయంతో ప్రజల అవస్థలు

వాజేడు/ గణపురం, జూలై 26 : వర్షాలకు రహదారులు అస్తవ్యస్తమయ్యాయి. పలుచోట్ల వరదలు రోడ్లు కోతకుగురయ్యాయి. మట్టి రోడ్లు బురదమయమవడంతో ప్రజలు కనీసం నడవలేని పరిస్థితి ఉంది. వాజేడు మండలం చెరుకురు నుంచి చింతూరు వెళ్లే ప్రధాన రహదారి ఇసుక లారీలతో గుంతలమయమైంది. వర్షాలకు నీరు నిలిచి బురదగా మారి బైక్‌కులు ఇతర వాహనాలు వెళ్లకుండా మారాయి. అలాగే ప్రగళ్లపల్లి నుంచి వెంకటాపురం వరకు మూడు నెలల క్రితం వేసిన రోడ్డు నాణ్యత లేక దెబ్బతిన్నది. ప్రగళ్లపల్లి నుంచి ఆర్‌గుంటపల్లి గ్రామాల మధ్య వెంకటాపురం వెళ్లే రోడ్డుపై పెద్ద గుంత పడి ప్రమాదకరంగా మారింది. అల్లివాగు బ్రిడ్జి రహదారితోపాటు ప్రగళ్లపల్లి శివారు వెంకటాపురం మండలం యోగితనగర్, కంకలవాగు, కనకదుర్గమ్మ గుడి వద్ద రహదారి గుంతలు పడింది. ఇటీవల ప్రగళ్లపల్లి శివారులో రోడ్డుపై ఉన్న గుంతను తప్పించబోయి రాత్రి సమయంలో రెండు కార్లు పొలాల్లోకి దూసుకుపోయాయి. గణపురం మండలం కొండాపురం, సీతారాంపురం గ్రామాలకు వెళ్లే రోడ్డు భారీ వర్షానికి కోతకు గురైంది. మూడు నెలల క్రితం మొరం పోసి గుంతలను పూడ్చారు. వరదలతో ప్రమాదకరంగా మారింది. ఆయా గ్రామాల్లో ఎవరైనా అనారోగ్యానికి గురైతే అంబులెన్స్ వెళ్లలేని పరిస్థితి. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఆయా గ్రామా ప్రజలు కోరుతున్నారు.

వాజేడు : గుంతలమయమైన చింతూరు-చెరుకురు ప్రధాన రహదారి

నోటు పుస్తకాలు అందజేస్తున్న గఫార్‌ఖాన్

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

మంగపేట, జూలై 26 : మండలకేంద్రంలోని ఎక్కటి సరోజినీ శేషారెడ్డి జూనియర్ కాలేజీలో చదువుతున్న పేద విద్యార్థులకు స్థానిక హబీబ్ మెడికల్ షాప్ యజమాని ఎండీ గఫార్‌ఖాన్ శుక్రవారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఏటా పలు గ్రామాల్లోని జడ్పీ హైస్కూళ్లలోని పేద విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న గఫార్‌ఖాన్‌ను స్థానికులు అభినందించారు. ప్రిన్సిపాల్ వెంకటయ్య, లెక్చరర్లు రేణుకాదేవి, జ్యోతిర్మయి, సంతోష్ కుమార్, లక్ష్మణ, అనిల్ కుమార్, రవీంద్ర నాయక్, శ్రీనివాస్, చిరంజీవి, రాజు, వైష్ణవి, వందన లక్ష్మి పాల్గొన్నారు.

రామప్ప ఆలయ పరిశీలన..

వెంకటాపూర్, జూలై 26 : మండలంలోని రామప్ప ఆలయం ఇటీవల కురుస్తున్న వర్షాలకు లీకేజీ అవుతోంది. కాగా, శుక్రవారం దేవాదాయ, ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత, ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, ఈవో శ్రీనివాస్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. ఆలయాన్ని పరిశీలించామని, తమ శాఖ తరపున త్వరలో లీకేజీని అరికట్టాలని కేంద్ర పురావస్తు శాఖ అధికారులను కోరనున్నట్లు తెలిపారు. వారి వెంట అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్, జూనియర్ అసిస్టెంట్ అవినాశ్ రెడ్డి, సిబ్బంది సంతోష్, సంతోష్, దామోదర్, రత్నకుమారి ఉన్నారు.

లీకేజీలను పరిశీలిస్తున్న దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

భూపాలపల్లి రూరల్, జూలై 26 : ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని ఎంఈవో దేవా అన్నారు. జిల్లాలో ఎంపికైన రిసోర్స్ పర్సన్లకు శుక్రవారం భూపాలపల్లి ఉన్నత పాఠశాలలో ఎంఈవో అధ్యక్షతన జాతీయ సాధన పరీక్షకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ జాతీయ సాధన పరీక్షలో ఏ అంశాలు అడుగుతున్నారో, గతంలో నిర్వహించిన నమూనా ప్రకారం విద్యార్థులకు బోధించి దేశ స్థాయిలోనే ముందు వరుసలో ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్ రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎంలు పాల్గొన్నారు.

మహదేవపూర్ ఎఫ్ఆర్వో కమల బదిలీ

మహదేవపూర్, జూలై 26 : మహదేవపూర్ ఎఫ్ఆర్వో కమల బదిలీ అయ్యారు. ఈ మేరకు అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నూతన ఎఫ్ఆర్వోగా కోటపల్లి ఎఫ్ఆర్వో రవి బదిలీపై ఇక్కడికి రానున్నారు.

ఉప్పొంగి ప్రవహిస్తున్న గోదావరి

కన్నాయిగూడెం/ మల్హర్/ పలిమెల, జూలై 26 : ఎగువన కురిసిన భారీ వర్షాలకు వరదనీరు వచ్చి చేరుతుండటంతో గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తున్నది. బ్యాక్ వాటర్‌తో శుక్రవారం మండలంలోని రాజన్నపేట, గంగగూడెం, గూర్రేపుల, ముప్పనపల్లి, బుట్టాయిగూడెం, చింతగూడెం గ్రామాల్లోని వంద ఎకరాలకు పైగా పొలాలు, పంట చేలు నీట మునిగాయి. ఇదే స్థాయిలో గోదావరి ఉధృతి పెరిగితే తెల్లవారే సరికి ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జిలను ముంచెత్తే అవకాశం ఉంది. ఏకదాటిగా కురుస్తున్న వర్షాలకు లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొల్లె సమ్మయ్య, సింగారం గ్రామానికి చెందిన వావిలాల పోతురాజు పూరి గుడిసెలు కూలిపోయాయి. అధికారులు స్పందించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. మేడిగడ్డ లక్ష్మీ బరాజ్ 85గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదలడంతో పలిమెల మండలంలోని లోతట్టు గ్రామాల్లోకి బ్యాక్ వాటర్ వచ్చి చేరుతున్నది. దీంతో ముకునూరు శివారు తోగు వాగు నిండు కుండాల ప్రవహిస్తుండటంతో సోమవారం భూపాలపల్లి నుంచి వయా మహదేవపూర్, పలిమెల, ముకునూరు, లక్ష్మీపూర్, కన్నాయిగూడెం, ఏటూరునాగాం గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. అధికారులు తోగు వాగును పరిశీలించి ప్రమాదాలు జరగకుండా రోడ్డుకు అడ్డంగా ముళ్ల కంచె ఏర్పాటు చేశారు. లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ హేమ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో ప్రకాశ్‌రెడ్డి సూచించారు. వర్షం కారణంగా మల్హర్ మండలం తాడిచర్ల జెన్‌కోలో రోజుకు 12 లక్ష క్యూబిక్ మీటర్ల ఓబి, 70వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచి పోయినట్ల మైన్ మేనేజర్ మూర్తి తెలిపారు.

కన్నాయిగూడెం : పంటపొలాలను ముంచెత్తుతున్న గోదావరి బ్యాక్ వాటర్

రైతులకు రుణాలు మంజూరు చేయాలి

కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగురూరల్, జూలై 26: రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మొదటి విడుత రుణమాఫీ పొందిన జిల్లాలోని రైతులందరికీ కొత్త రుణాలను బ్యాంకు అధికారులు మంజూరు చేయాలని కలెక్టర్ టీ ఎస్ దివాకర అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారులకు సమాచారం అందించి, బ్యాంకుల వద్దకు రైతులు వెళ్లి రుణాలు రెన్యూవల్ చేసుకునేలా చూడాలన్నారు. బ్యాంకర్ల వద్దకు వచ్చే ఫిర్యాదులను కమిటీలకు పంపిస్తే జిల్లా స్థాయిలో రోజు వారీ ఫిర్యాదులను డీఏవో సమీక్షించాలన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా బ్యాంకు పని వేళలు పెంచి వారికి సేవలు అందించాలన్నారు. రుణమాఫీ కోసం వచ్చే రైతులకు బ్యాంకు అధికారులు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్‌కుమార్, డీసీవో సర్దార్‌సింగ్, డీఏవో విజయచంద్ర, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

మామపై అల్లుడు కత్తితో దాడి

ఆస్పత్రికి తరలించిన కుటుంబ సభ్యులు

వెంకటాపూర్, జూలై 26 : తనపై భార్య కేసు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నదనే నెపంతో మామపై అల్లుడు కత్తితో దాడి చేసిన ఘటన మండలంలోని కేశాపూర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్సై జక్కుల సతీశ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఆనందం నారాయణ కూతురు లహరిని అదే గ్రామానికి చెందిన గాదె కర్ణాకర్ 2015లో ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఒక బాబు పుట్టాడు. తర్వాత వారి మధ్య తగాదాలు రావడంతో 2018లో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కర్ణాకర్‌పై కేసు నమోదైంది. భర్త నుంచి తనకు మెయింటెన్స్ ఇప్పించాలని లహరి ములుగు కోర్టును ఆశ్రయించగా ప్రతి నెలా రూ. 4వేలు చెల్లించాలని గురువారం కోర్టు ఆదేశించిందని ఎస్సై తెలిపారు. కేసు రాజీ పడకుండా తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారనే నెపంతో శుక్రవారం రాత్రి అత్తగారి ఇంటికి చేరుకున్న కర్ణాకర్ కూరగాయల కత్తితో మామపై దాడి చేయగా నుదురు, తల ఎడమ భాగం, కుడి చేతిపై దాడి చేశాడు. కుటుంబ సభ్యులు చికిత్స కోసం 108 అంబులెన్స్‌లో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ రైతు సంఘం జయశంకర్ జిల్లా కార్యదర్శి రజనీకాంత్

చిట్యాల, జూలై 26 : రాష్ట్ర వ్యవసాయ బడ్జెట్‌ను సవరించి రైతాంగ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ శుక్రవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. రుణమాఫీలో కొంత మంది అర్హులకు రుణాలు రద్దు కావడం లేదని, ప్రభుత్వం ప్రకటించిన 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు బాకీ ఉన్న వారందరికీ వర్తింపజేయాలన్నారు. ధరణి లోపాలను సరిచేయడానికి మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు విచారణ జరిపినప్పటికీ సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. మార్కెట్లలో ధాన్యానికి రక్షణ ఉండేలా ప్లాట్ ఫారాలు, టార్పాలిన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే అవసరమైన చోట కోల్డ్ స్టోరేజీల నిర్మాణం చేయాలని కోరారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఏటూరునాగారం, జూలై 26 :వరదలు పెరుగుతున్న దృష్ట్యా గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ అన్నారు. మండలంలోని రామన్నగూడెం పుష్కరఘాట్, ఓడవాడలను శుక్రవారం సాయంత్రం సందర్శించి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. రెండో ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి ఉధృతంగా పెరుగుతున్నందన ముంపు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు వదర ఉధృతిని తెలుసుకోవాలని కోరారు.

జ్వరాలు ఎక్కువగా ప్రబలే గ్రామాలపై దృష్టి పెట్టాలి

మంగపేట, జూలై 26 : జ్వరాలు ఎక్కువగా ప్రబలే గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు వైద్య సిబ్బందికి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని మూడు పీహెచ్‌సీల పరిధి గ్రామాల్లో అధికంగా జ్వరాల కేసులు వస్తున్న ప్రదేశాల్లో పరిష్ఠి చక్కబడేంత వరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దన్నారు.

శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులు

కృష్ణకాలనీ, జూలై 26 : శుభకార్యాల కోసం ఆర్టీసీ బస్సులను అద్దెకు ఇవ్వనున్నట్లు భూపాలపల్లి డిపో మేనేజర్ లక్ష్మీ నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు సురక్షితమైన ప్రయాణం అతి తక్కువ ఖర్చుతో పెళ్లిళ్లు, శుభ కార్యాలు, తీర్థయాత్రలకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ బస్సులు అద్దెకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 99592 26707, 97019 67519 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

తహసీల్దార్‌గా లక్ష్మీరాజయ్య ..

వెంకటాపురం(నూగూరు): మండల తహసీల్దార్‌గా లక్ష్మీ రాజయ్యను నియమిస్తూ అదనపు కలెక్టర్ మహేందర్‌జీ ఇటీవల ఉత్తర్వులు జారీ చేయగా, శుక్రవారం ఆయన బాధ్యతలు తీసుకున్నారు. గతంలో తహసీల్దార్‌గా పనిచేసిన వీరభద్రప్రసాద్‌ను కలెక్టరేట్ కార్యాలయ సూపరిండెంట్‌గా బదిలీ చేసి, లక్ష్మీరాజయ్యను మండల తహసీల్దార్‌గా నియమించారు.

సీతారాంపూరంలో కార్డన్ సెర్చ్

వెంకటాపురం(నూగూరు), జూలై 26 : అసాంఘిక శక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కొప్పుల తిరుపతిరావు సూచించారు. శుక్రవారం సీతారాంపురంలో కార్డన్ సర్చ్ నిర్వహించి, గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో వాగులు, వంకలు పొంగుతున్నాయని, ప్రజలు చేపలవేటకు వెళ్లొద్దని సూచించారు.

జయశంకర్ జిల్లాలో 17 మి.మీ వర్షపాతం

భూపాలపల్లి రూరల్, జూలై 26 : జిల్లాలో శుక్రవారం ఉదయం 8:30 గంటల వరకు 17 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మహదేవ్‌పూర్ మండలంలో 26.8 మి.మీ, మహాముత్తారం 22.8, పలిమెల 31.2, కాటారం 29.4, మల్హర్‌రావు 14.4, టేకుమట్ల 12.8, మొగుళ్లపల్లి 8.2, చిట్యాల 11, రేగొండ 10, గణపురం 8.4, భూపాలపల్లి మండలంలో 12.8 మి.మీ వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు.

జ్వరంతో వ్యక్తి మృతి

వెంకటాపురం (నూగూరు) జూలై 26 : మండలంలోని రాచపల్లి గ్రామానికి చెందిన వాసం వెంకటేశ్ (31) శుక్రవారం జ్వరంతో మృతిచెందాడు. మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేయించారు. జ్వరం తగ్గక పోవడంతో మెరుగైన వైద్య కోసం భద్రాచలం వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు.

గణపురం ఎస్సైగా రేఖ అశోక్

గణపురం, జూలై 26 : గణపురం ఎస్సైగా రేఖ అశోక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సాంబమూర్తి భూపాలపల్లి సీసీఎస్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తానన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు.

చెట్టు విరిగిపడి 108 పైలట్‌కు గాయాలు

వెంకటాపూర్, జూలై 26 : అంబులెన్స్ పైలట్ నైట్ డ్యూటీకీ వెళ్తున్న క్రమంలో చెట్టు విరిగిపడి తలకు గాయాలయ్యాయి. ఎస్సై సతీశ్ కథనం ప్రకారం.. శుక్రవారం సాయంత్రం మహ్మద్ రషీద్ 108 పైలెట్‌గా భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రం చేస్తుంటాడు. నైట్ డ్యూటీ కోసం ములుగు జిల్లా కేంద్రం నుంచి వెళ్తుండగా లక్ష్మీపురం ప్రాంతంలో చెట్టు కొమ్మలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో రషీద్ తలకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై తన వాహనంలో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని వినతి

భూపాలపల్లి రూరల్, జూలై 26 : మున్సిపల్ పరిధి భాస్కర్ గడ్డలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే అర్హులకు కేటాయించాలని కలెక్టర్ రాహుల్‌శర్మకు జై మహా భారత్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్‌పీకే సాగర్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా డబుల్ బెడ్‌రూం ఇండ్ల ఊసే ఎత్తడంలేదన్నారు. ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా పేదలకు ఇండ్లు కేటాయించాలని కోరారు.

కార్గిల్ జవాన్లకు కొవ్వొత్తులతో నివాళి

ములుగురూరల్, జూలై 26 : కార్గిల్ యుద్ధం పూర్తయి 25 ఏండ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలో బీజేవైఎం నాయకులు కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో ఎందరో జవాన్లు అమరులయ్యారని, అప్పటి నుంచి వారి స్మృతిగా కార్గిల్ విజయ్ దివాస్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాం, మండల అధ్యక్షుడు గాదం కుమార్, గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ నాయకులు పాల్గొన్నారు.

జాతీయ మహానంది పురస్కారానికి విద్యార్థుల ఎంపిక

కృష్ణ కాలనీ, జూలై 26 : జాతీయ మహానంది పురస్కారానికి రెన్ స్టార్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు ఎంపికైనట్లు డాన్స్ మాస్టర్ నాని తెలిపారు. ఈ నెల 28న విశ్వ విఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ సంస్థ విద్యార్థుల పలు నృత్య ప్రదర్శనలను గుర్తించింది. విద్యార్థులు త్రిపుర, స్థార్తియ, అద్విక, హర్షిని, మేఘన, శ్రీ హర్షిని, నిహీరా, దేవర్షిని, భవ్య శ్రీ, ఆధ్యా, వినీషా, భవిష్య, రియాన్షి, ఆరోహిలకు జాతీయ మహానంది అవార్డును మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అందజేశారన్నారు.

మావోయిస్టులకు సహకరించొద్దు

వెంకటాపురం(నూగూరు), జూలై 26 : మావోయిస్టులకు సహకరించవద్దని సీఐ బండారి కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ మావోయిస్టు సానుభూతి పరులకు కౌన్సెలింగ్ నిర్వహించి, మాట్లాడారు. వారోత్సవాల నేపథ్యంలో సానుభూతి పరులు గ్రామాల్లో మావోయిస్టులకు సహకరించకుండా సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు. ఎస్సై తిరుపతిరావు పాల్గొన్నారు.

భూపాలపల్లి జిల్లాలో తహసీల్దార్ల బదిలీ

భూపాలపల్లి రూరల్, జూలై 26 : జిల్లాలోని తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గణపురం, చిట్యాల తహసీల్దార్లు మురళీధర్‌రావు, ఎండీ ఖాజా మోహినుద్దీన్‌ను కలెక్టర్ కార్యాలయానికి, రేగొండ తహసీల్దార్ సత్యనారాయణస్వామిని గణపురం, సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న స్వేతను రేగొండ, పలిమెల తహసీల్దార్ హేమను చిట్యాల, భూపాలపల్లి నాయబ్ తహసీల్దార్ ఎం అనిల్‌ను పలిమెల, నాయబ్ తహసీల్దార్ పీ అంజలిని భూపాలపల్లి తహసీల్దార్‌గా కలెక్టర్ బదిలీ చేశారు.

మహ్మద్‌గౌస్‌పల్లిలో మావోయిస్టు అశోక్ అంత్యక్రియలు

ములుగురూరల్, జూలై 26 : భద్రాద్రి కొత్తగూడెం-ములుగు జిల్లా సరిహద్దుల్లో బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు అశోక్ అలియాస్ విజేందర్ అంత్యక్రియలు శుక్రవారం మండలంలోని మహ్మద్‌గౌస్‌పల్లిలో నిర్వహించారు. అశోక్ సొంత గ్రామం భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బుద్దారం అయినప్పటికీ అతడి సోదరుడు నల్లమారి కుమారస్వామి బతుకుదెరువు కోసం మహ్మద్‌గౌస్‌పల్లికి వచ్చి నివాసం ఉంటున్నాడు. స్వగ్రామంలో కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో మహ్మద్‌గౌస్‌పల్లి శ్మశాన వాటికకు నేరుగా తీసుకొచ్చి అంత్యక్రియలు చేశారు.

జప్తు నోటీసు జారీ

ములుగురూరల్, జూలై 26: ములుగు జిల్లా కేంద్రంలోని సాయి సహస్ర రైస్‌మిల్లు యాజమాన్యానికి తెలంగాణ రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం జప్తు నోటీసులను గురువారం అందజేసినట్లు సివిల్ సప్లై డీఎం రాంపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిల్లు యాజమాన్యం వారు సీఎంఆర్ బాకీ కింద ప్రభుత్వానికి జరిమానాలతో కలిపి రూ. 14 కోట్ల 41 లక్షల 12 వేల 101 బాకీ ఉన్నట్లు తెలిపారు. ఈ మిల్లుకు సంబంధించిన స్థలం, వడ్లు, బియ్యం, యంత్రాలు, గోదాంలు, లారీలు, డీసీఎంలు, ట్రాక్టర్లు, మిల్లు ఆవరణలోని అన్ని వస్తువులపై ఎలాంటి క్రయ విక్రయాలు చేయరాదని, దీన్ని ప్రజలు గమనించాలని డీఎం పేర్కొన్నారు.

కరెంట్ స్తంభాన్ని ఢీ కొన్న కారు

ఒకరికి స్వల్ప గాయాలు

భూపాలపల్లి రూరల్, జూలై 26 : భూపాలపల్లి పట్టణంలోని మైసమ్మగుడి సమీపంలో రాత్రి 12 గంటల సమయంలో కారు వేగంగా వచ్చి కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ముందు భాగం నుజ్జునుజ్జు కాగా అందులోని వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. మంథనికి చెందిన రాజు గురువారం సాయంత్రం పట్టణంలోని రామప్ప కాలనీకి చెందిన బంధువుల ఇంటికి వస్తుండగా కారు అదుపుతప్పి కరెంటు స్తంభాన్ని ఢీకొట్టింది. గాయాలైన రాజును స్థానికులు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. శుక్రవారం ఉదయం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కాటారంలో ఆపరేషన్ ముస్కాన్

కాటారం, జూలై 26: మండల కేంద్రంలో ఆపరేషన్ ముస్కాన్ కాటారం సబ్ డివిజన్ ఇన్‌చార్జి, డీసీపీయూ కౌన్సిలర్ శైలజ, ఎస్సై బాలకిషన్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది బాల కార్మిక నిరోధక చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓ బాల కార్మికుడిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించి పనిలోకి పంపవద్దని సూచించారు. ఇప్పటివరకు కాటా రం సబ్ డివిజన్‌లో 9 మంది బాల కార్మికులను గుర్తించినట్లు ఇన్‌చార్జి శైలజ తెలిపారు. వీరిలో ఒకరిని పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల